


అమృతాంజలి

సేవకులకు ఆత్మ బంధువు...సాయి సైనికుడు

అలుపెరుగని సేవలు చేసిన సాయి సేవకుడు

సాయిని చేర్చిన హృదయంతో పయనమయ్యాడు

మంచిని సదా పెంచిన మన మంచాల నాగేందర్

సేవను అకుంఠిత దీక్షతో చేయాలన్న సంకల్పం

సాయి బంధువులకు అందించి వెళ్ళాడు నేడు

ఆచంద్ర తారార్కము నిలిచేనులే అతని సేవా కీర్తి!

3 దశాబ్దాల ప్రయాణం. సామాన్య సాయి భక్తుడే అనుకున్నాం...అసామాన్య సేవలకు ఆలవాలం అయ్యాడు. అనతి కాలంలోనే హిమాయత్ నగర్ సాయి సంస్థలకు హిమ్మత్ వాలా అయ్యాడు...భాగ్యనగర సాయి సంస్థలకు పెట్టని కోటగా మారాడు. అతి చిన్న వయసులోనే హృద్రోగం సాయి ఉన్నత వైద్యాలయంలో శస్త్ర చికిత్సతో పునః ప్రాణ ప్రతిష్ఠ చేసుకుని హృదిలో సాయిని నింపుకుని దశాబ్ద కాలం పాటు స్వామి ఇచ్చిన తన మన ధన ప్రాణాలు అన్ని ఏకం చేసి

సేవలు అందిస్తూనే వున్నాడు. హైదరాబాద్ సాయి యూత్ ద్వారా శివంలో ప్రారంభించిన యువజన సాధికారత కార్యాన్ని తన భుజాల మీద ఎత్తుకుని అలుపెరుగని సేవలు అందించాడు. తనకి తెలిసిన సాంకేతిక నైపుణ్యాలకు పదును పెట్టి సాయి సందేశాన్ని అందరికీ చేరువ చేర్చే సంకల్పం తీసుకున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలు అందరూ చేరి అతనికి తోడు నిలిచారు. సాయి సేవకుడు అంటే ఇలాగే ఉండాలన్న ఆశయంతో బ్రతికాడు. ఎన్ని కష్టాలు వచ్చినా సాయి సంస్థను వదలక...శివం నుండి కదలక...ఎవరు వచ్చినా మెదలక...సాయి కార్యాన్ని ఎదలోకి తీసుకున్నాడు. ఇన్ని సేవలలో యద బలహీనమైంది పట్టించుకోలేదు కాబోలు. అమెరికా లో బిడ్డ మరో బిడ్డకు జన్మ నిచ్చే సమయంలో తోడు ఉండాలని విదేశీ ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నాడు...ఇంతలో స్వామి పిలుపునందుకున్నాడు. ఏమో...తను మళ్ళీ తన పాపకు పాపగా పుట్టేస్తాడేమో...చూద్దాం సాయి సంకల్పం ఎలా ఉందో...

మనం అందరం నాగేందర్ కుటుంబానికి తోడుగా నిలబడి...స్వామి వారికి ఇచ్చిన కుటుంబ సభ్యులుగా మనం పని చేద్దాం.

ఈ సాయి సాయి ఆత్మ బంధువు సదా మన లాంటి వారికి ఆదర్శాలను అందిస్తూనే ఉంటాడు కాబట్టి...ఇది వారికి అమృతాంజలి అన్నాను.

సాయిరాం

ప్రేమతో...ప్రార్ధనలతో

బాలచంద్ర